RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి84 పేజీలు 04 ఆదివారం07 సెప్టెంబర్ 2025

# అభివృద్ధి..సంక్షేమం

## రెండు జోడెద్దుల్లా పాలన



మన సాక్షి గొంతుక డెస్క్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూఅభివృద్ధి, సంక్షేమాన్ని జోడేద్దుల వలె ముందుకు తీసుకువెళుతున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లు ఎవరిది, ఏ స్థాయిలో ఉందో చూసి వెంటనే లబ్ధిదారుని ఖాతాలో ప్రతి సోమవారం డబ్బులు జమచేస్తున్నామని వెల్లడించారు.
రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ దేశానికి కాంగ్రెస్ శ్రీరామరక్ష అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని చెప్పారు.

# దేవాలయాల అభివృద్దే ధ్యేయం

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ తో ముందుకు సాగుతోందని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు



# ఆలయాల మూసివేత



మన సాక్షి గొంతుక డెస్క్ చంద్రగ్రహణం కారణంగాఆదివారం (సెప్టెంబర్ 7) తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం మూడపడనుంది. ఆ రోజు సాయంత్రం మూడున్నర గంటల నుంచి మరుసటి రోజు అంటే (సెప్టెంబర్ 8) తెల్లవారు జామున 3 గంటల వరకూ దాదాపు 12 గంటల పాటు శ్రీవారి ఆలయాన్ని మూసివేయ నున్నారు.అంతే కాకుండా ఆదివారం (సెప్టెంబర్ 7)న ఆర్జిత సేవలన్నీ రద్దు చేసినట్లు టీడీడీ ప్రకటించింది. అలాగే ఆ రోజు సాయంత్రం 3 గంటల నుంచి మరుసటి రోజు అంటే సోమవారం (సెప్టెంబర్ 8) ఉదయం ఎనిమిదిన్నర గంటల వరకూ అన్నప్రసాద వితరణ కేంద్రాలను కూడా మూసివేస్తున్నట్లు టీడీడీ ప్రకటించింది.

## హఠాత్తుగా ట్యాంక్ బండ్ వద్ద

# కనిపించిన సీఎం

మన సాక్షి గొంతుక డెస్క్ ఒకవైపు నగరంలో గణేశ్ నిమజ్జనం కోలాహలంగా సాగుతున్న వేళ.. సీఎం రేవంత్‌రెడ్డి ఉన్న పళంగా ట్యాంక్ బండ్‌ను సందర్శించారు. ఎలాంటి సమాచారం లేకుండా ఎటువంటి ఆర్భాటం లేకుండా ట్యాంక్‌బండ్‌కువచ్చారు.పూర్తిస్థాయి భద్రత లేకుండా నలుగురైదుగురు వ్యక్తిగత సిబ్బందితో ట్యాంక్ బండ్ వద్దకు వచ్చారు సీఎం రేవంత్.అసలు నిమజ్జన ఏర్పాట్లు ఎలా ఉన్నాయో స్వయంగా వచ్చి పరిశీలించారు. అక్కడకు వచ్చిన భక్తులతో సీఎం రేవంత్ మాట్లాడారు. గణేష్ నిమజ్జనంకు సంబంధించి ఏమైనా ఇబ్బందులున్నాయో అని అడిగి తెలుసుకున్నారు సీఎం రేవంత్.



# చదువుతో పాటే విదేశీ భాషల్లో శిక్షణ

మన సాక్షి గొంతుక డెస్క్ 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి అవకాశాలకు సీడాప్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు.. ఇకపై చదువుతోపాటే విదేశీ భాషల్లో శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామీణ యువతకు ఇదో గోల్డెన్ అవకాశమని జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువత తెలిపారు. విదేశాల్లో నర్సింగ్ జాబ్ చేయాలనేది తమ కల అని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కలలను సాకారం చేసుకున్నట్లు వివరించారు.






# దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్

మన సాక్షి గొంతుక డెస్క్ భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఎస్ఐఆర్ ప్రక్రియను దేశ వ్యాప్తంగా చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. ఈ నెల 10వ తేదీన అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్లతో ఈసీ ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

# వైఎస్సార్‌సీపీ 'అన్నదాత పోరు



మన సాక్షి గొంతుక డెస్క్ ఏపీలో చంద్రబాబు సర్కార్ నిర్లక్ష్యం కారణంగా రైతులకు యూరియా కొరత, రైతాంగ సమస్యలపై వైఎస్సార్‌సీపీ నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో ఈనెల 9న వైఎస్సార్‌సీపీ 'అన్నదాత పోరు' కార్యక్రమం చేపట్టనుంది



# రోప్‌వే కూలిపోయి ఆరుగురు మృతి

మన సాక్షి గొంతుక డెస్క్ రోప్‌వే కూలిపోవడంతో ఆరుగురు వ్యక్తులు మరణించారు. ఈ విషాదకర సంఘటన గుజరాత్‌లో చోటుచేసుకుంది. శనివారం సాయంత్రం పంచమహల్ జిల్లాల్లో ఈ ప్రమాదం జరిగింది.పావగఢ్‌లో కొండపైకి నిర్మాణ సామాగ్రిని తీసుకెళ్తున్న రోప్‌వే కూలిపోవడంతో ఇద్దరు లిఫ్ట్ ఆపరేటర్లు సహా ఆరుగురు మరణించారు

# చాకలి ఐలమ్మ 40 వర్ధంతి కార్యక్రమాలను జయప్రదం చేయండి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 6 హైదరాబాద్ ఈనెల 10వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో నియోజకవర్గ కేంద్రాలలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమాలను జయప్రద చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు బిసి సంఘ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో..భూమి కోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం చేసిన ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ సాయుధ పోరాటం చేసిన చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమాలను బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ అప్పటి హైదరాబాదు రాష్ట్రానికి స్వాతంత్ర ఇవ్వకుండా అడ్డుపడ్డ నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ ఆగడాలను ప్రతిఘటించి తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన ఆనాటి కమ్యూనిస్టు పార్టీ నాయకుల పిలుపు అందుకొని విసునూరు దొరల ఆదిపత్యానికి సవాల్ విసిరిన తొలి మహిళ కమ్యూనిస్టు నేత అని అలాంటి మహనీయురాలు వర్ధంతి మరియు జయంతి కార్యక్రమాలు ఈ నెలలోనే ఉన్నందున యావత్తు బిసి లోకం స్పందించి ఆమె కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహించాలని ఆయన కోరారు
ప్రపంచవ్యాప్తంగా దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు ఉద్యమాలు మళ్ళీ ఊపొందుకుంటున్న ఈ తరుణంలో ఆమె చేసిన త్యాగాలను ఈ తరాలకు వివరించాలని తద్వారా పాలకులు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.జీఎస్టీ తగ్గించామని చంకలు గుద్దుకుంటున్నారు... అసలు జిఎస్టి పెంచింది ఎవరు తగ్గించేది ఎవరో ప్రజలకు వివరించాలని ఆయన కోరారు.

శంకర్‌పల్లి విఠలేశ్వరాలయంలో మట్టి గణపతికి

# పూజలు చేసిన ముగ్గురు ఎస్ఐలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్ సమీపాన గల శ్రీ విఠలేశ్వర ఆలయంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన మట్టి గణపతికి ముగ్గురు ఎస్సైలు దేవేందర్, సురేష్, బీరప్పలు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు రాజేశ్వర్ జోషి వారిని స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులకు ప్రముఖ వ్యాపారవేత్త దారం ప్రభు అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దారం వెంకటేష్, దారం శ్రీనివాస్, దారం రాఘవేందర్, ఉన్నారు.

## చందిప్ప శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో

# అందెల రవమిది చిత్ర యూనిట్ బృందం ప్రత్యేక పూజలు

ఆలయ ఆవరణలో ఆలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు చేతుల మీదుగా సినిమా పోస్టర్ విడుదల



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ వారిలో వెలిసిన 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో అందెల రవమిది చిత్ర యూనిట్ బృందం శనివారం స్వామి వారికి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం నాట్య మార్గం ప్రొడక్షన్ బ్యానర్ పై నిర్మాత ఇంద్రాణి దావులూరి శివ భట్టిప్రోలు సమర్పణలో తెరకెక్కుతున్న అందెల రవమిది సినిమా పోస్టర్ ను ఆలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు స్వామి చేతుల మీదుగా విడుదల చేశారు.ఆలయ నిర్వాహకులు చిత్ర యూనిట్ బృందానికి స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, చిత్రపటాన్ని బహుకరించారు. చిత్ర బృందం మాట్లాడుతూ ఈ సినిమా ఈనెల 19న థియేటర్లలో విడుదల కానుందని, అలాగే అమెజాన్ ప్రైమ్ ఓటీటిలో దసరాకు రాబోతుందని తెలియజేశారు. అయితే పోస్టర్ మాత్రం చాలా ఆసక్తికరంగా ఉంది. చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే, రచయిత అమెరికా వాస్తవ్యులు ఐటీ రంగ నిపుణులు వేణు నక్షత్రం 30 సంవత్సరాల నుంచి అక్కడే స్థిరపడ్డారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, డబ్బింగ్ కళాకారిణి రైటర్ వ్యాఖ్యాత కృష్ణవేణి శరగోపం, అర్చకులు ప్రమోద్, కమిటీ సభ్యుడు గోపాల్ ఉన్నారు.



## ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం

# చేసిన బిజెపి నాయకులు

మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లా, రామకృషా?పూర్ మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం క్యాతనపల్లి మున్సిపాలిటీ లో బిజెపి పట్టణ అధ్యక్షులు ఠాగూర్ ధన్ సింగ్ ఆధ్వర్యంలో స్థానిక సూపర్ బజార్ చౌరస్తాలో లో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు భారతదేశ ప్రజలు సుంక రూపం లో పడుతున్న కష్టాలను చూసి చలించిపోయిన నరేంద్ర మోడీ జాతీయా జీఎస్టీ శాతాన్ని తగ్గిస్తూ చరిత్రత్మక నిర?యం తీసుకోవడం హర్షనీయమని బిజెపి పట్టణ అధ్యక్షులు ఠాగూర్ ధన్ సింగ్ అన్నారు భారతదేశ ప్రజలపై ఉన్న ప్రేమ ను నరేంద్ర మోడీ ఈ యొక్క పన్ను విషయంలో నిరూపించుకున్నారని అలాగే తెలంగాణ రాష్ట్రంలో కూడా అధిక పన్నులతో ప్రజలు కష్టాలు పడుతున్నారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రాష్ట్ర సుంకాన్ని తగ్గించి రాష్ట్ర ప్రజలపై ఉన్న ప్రేమను చాటుకోవాలని లేదంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి తెలంగాణ ప్రజలపై కపట ప్రేమ ఉందని ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆరుముళ్లపోశం ప్రధాన కార్యదర్శి కళాధర్ రెడ్డి,, టౌన్ వైస్ ప్రెసిడెంట్ కూన్సత్ సంతోష్ రామ్,బంగారి వేణుగోపాల్, జిల్లా కౌన్సిల్ మెంబర్ వైద్య శ్రీనివాస్, వేముల అశోక్, పాకాల ప్రభాకర్, దేవేందర్, సాయి, పాకాల శ్రీలత, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# వినాయక లడ్డూ వేలంపాట సందడి



ప్రజా గొంతుక. శంషాబాద్శంషాబాద్ వెంకటేశ్వరా కాలనీ బంగారు మైసమ్మ దేవాలయంలో మైసమ్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక లడ్డు వేలంపాట ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అన్నెపు ప్రభు ముదిరాజ్ 31,000 రూపాయలకు లడ్డూను కైవసం చేసుకున్నారు.కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పనుగంటి పర్వతాలు, మండల కార్యదర్శి నర్రా గిరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మైసమ్మ యూత్ అసోసియేషన్ సభ్యులు కిరణ్ కుమార్, శ్రీనివాస్ చారీ, శంకర్ రెడ్డి, నరసింహా చారీ, శేఖర్ యాదవ్, రవీందర్, కుర్మయ్య, నవీన్ చారీ, ప్రవీణ్ చారీ, అరవింద్ చారీ, జగదీశ్ చారీ, నరేందర్ చారీ, జై ప్రకాష్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను

# కలిసిన మంత్రి తుమ్మల



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 (మన సాక్షి గొంతుక):ఢిల్లీ పర్యటనలో భాగంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను కలిశారు. ఈ సందరరేగా రఘునాథపాలెం మండలంలోని తండాలలో డ్రైనేజ్ వ్యవస్థ నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.డ్రైనేజ్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తండాలకు శాశ్వత పరిష్కారం కోసం 110 కోట్ల రూపాయల నిధులు అవసరమని మంత్రి తుమ్మల వివరించారు. ఈ నిధుల మంజూరులో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు.



# వాటర్ క్యాన్లను పంపిణీ చేసిన చౌదర్ పల్లి సతీష్

మన సాక్షి గొంతుక న్యూస్/లింఘాల ఘనపూర్: మండలంలోని మాణిక్యాపురం గ్రామంలో బీజేపీ జనగామ జిల్లా కార్యదర్శి చౌదర్ పల్లి సతీష్ గ్రామంలోని ప్రజలకు సుమారు 300 వందల వాటర్ క్యాన్లను అందించారు.ఈ సందరరేగా గ్రామ ప్రజలు చౌదర్ పల్లి సతీష్ ను అభినందించారు.అదేవిధంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో సతీష్ ముందు ఉంటారని,ప్రజల మనిషిగా అందరిని కలుపుకుని పోతారని తెలిపారు.అనంతరం సతీష్ మాట్లాడుతూ ప్రజలకు సేవా చేసే అవకాశం ఎల్లప్పుడూ చేస్తానని ఈ సందరరేగా తెలియజేశారు.ఈ వాటర్ క్యాన్ల పంపిణీ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భారీగా తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో మాణిక్యపురం బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండ ఆంజనేయులు,బీజేవైఎం రాష్ట్ర ప్రోటోకాల్ కన్వీనర్ దూసర విజయకుమార్,వడగం రాజేష్,రాగం బాలరాజు, వడగం కరుణాకర్,వడగం హరీష్,మరి కుక్కల ప్రశాంత్, బడికేమల్లేష్,చౌదర్పల్లి మహేందర్,చౌదర్పల్లి రవి, బడికే కరా?కర్,బడికే చంద్రం, రాగం భాను,నర్ర అజయ్ రెడ్డి,మరికుక్కల పరశురాములు తదితరులు పాల్గొన్నారు.


# ్వరలో మహానగరానికి గోదావరి జలాలు

ప్రజా గొంతుక. శంషాబాద్మహానగర వాసుల తాగునీటి సమస్యలు,పరిష్కారమవుతున్నాయి. గోదావరి జలాలను హైదరాబాద్‌కు తీసుకురావడానికి ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. సుమారు 7,360 కోట్ల అంచనా వ్యయంతో మెట్రో వాటర్ వర్క్స ఆధ్వర్యంలో గోదావరి తాగునీటి సరఫరా పథకం (ఫేజ్%--1 ఉ% 2), ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ రిజర్వాయర్ల నింపడం, అలాగే మూసీ నది పునరుద్ధరణ పనులు చేపట్టనున్నారు.ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో రానున్నారు. ఈ నేపథ్యంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ శనివారం రోజు సంబంధిత విభాగాల అధికారులతో కలిసి ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు.ఇక హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో నియో పోలీస్ లేఅవుట్ వద్ద ఓఆర్ఆర్ ఎగ్జిట్ 1ఏ వద్ద ట్రంపెట్ ఇంటర్‌ఛేంజ్ నిర్మాణం కూడా ప్రారంభం కానుంది. ఈ ప్రాజెక్టుకు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ శంకుస్థాపన సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పరిశీలించి అధికారులు, ఇంజనీర్లతో సమీక్షించారు.ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, "మహానగర ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడం, మూసీ పునరుద్ధరణ, ట్రాఫిక్ సమస్యలు తగ్గించడమే ఈ ప్రాజెక్టుల ముఖ్యోద్దేశ్యం. ఈ పనులు పూర్తయ్యాక హైదరాబాద్ రూపురేఖలు మారిపోతాయి" అని తెలిపారు.



## మొదటి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన బుసిరెడ్డి

# ఫౌండేషన్ చైర్మన్ పాండన్న




మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం
హైదరాబాద్,హోటల్ సారధి గ్రాండ్, హస్తినాపురం నందుతిరుమలగిరి సాగర్ మండలం,కొంపల్లి గ్రామ వాస్తవ్యులు అయినటువంటి పెయ్యల శ్రీనివాస్–శ్రీలహరి దంపతుల ముద్దుల పుత్రిక సితార మొదటి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న వీరితో పాటు ఈ పుట్టిన రోజు కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి,కున్ రెడ్డి కృషా? రెడ్డి,కల్లూరి కరుణాకర్ రెడ్డి,షేక్ అబ్దుల్ కరీం,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠపురం కాలనీలో

## గణనాథుని 9 రోజుల ఉత్సవాలు



బడంగ్‌పేట్, సెప్టెంబర్ 6 (మన సాక్షి గొంతుక):నాదర్‌గుల్ 9వ వార్డు శ్రీ వైకుంఠపురం కాలనీలో గణనాథుని తొమ్మిది రోజుల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు కోటగిరి క ృష?రావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కాలనీవాసులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఉత్సవాల భాగంగా శు క్రవారం లడ్డు వేలం జరిగింది. ఇందులో పెద్ద లడ్డును అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఆమడాపురం క ృష?గౌడ్ రూ.2,21,000లకు కైవసం చేసుకోగా, చిన్న లడ్డును తేనేటి రామక ృష?రెడ్డి రూ.1,10,000లకు దక్కించుకున్నారు.లడ్డులు కైవసం చేసుకున్న వారిని అసోసియేషన్ అధ్యక్షుడు కోటగిరి క ృష?రావు, ప్రధాన కార్యదర్శి జి. సురేందర్‌కుమార్, ఉపాధ్యక్షులు ఎం.డి. షఫీయుద్దీన్, కె. వెంకటేష్ చారి, కోశాధికారి టీ. ప్రదీప్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు, కాలనీవాసులు ఘనంగా సన్మానించారు.



## ముఖ్యమంత్రి సభను విజయవంతం

## చేయాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్(మన సాక్షి గొంతుక)రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గండిపేట్‌లో నిర్వహించే సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈనెల 8వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు గండిపేట్‌లో సభ జరగనుందని తెలిపారు.పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి, మాజీ వైస్ ఎంపీపీ, ఫాక్స్ చైర్మన్‌లు, డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు సభ్యులు, మీడియా మిత్రులు, పత్రికా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, పార్టీ కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు అందరూ భోజన కార్యక్రమాలు ముగించుకొని మధ్యాహ్నం 2 గంటలకు శంషాబాద్ పార్టీ కార్యాలయం వద్దకు సమయపాలనతో హాజరుకావాలని కోరారు.ఈ మేరకు పార్టీ సీనియర్ నాయకుడు కె. చంద్రారెడ్డి, నర్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, పార్టీ నాయకుడు నీళ్ల శ్రీధర్ గౌడ్ అందరినీ పిలుపునిచ్చారు.

## బృందావన్ టౌన్‌షిప్‌లో గణేశుని

## నిమజ్జన శోభాయాత్ర



మన సాక్షి గొంతుక. శంషాబాద్‌శంషాబాద్ : బృందావన్ టౌన్‌షిప్‌లో గణనాథుని నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. సాయంత్రం భారీగా ఊరేగింపుగా గణపతి బాబా విగ్రహాన్ని మంగళహారతులతో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా లడ్డు వేలంపాటను ఉత్సాహంగా నిర్వహించారు.మొదటి లడ్డును మల్కాజి రవి 42 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. వరుసగా మూడో సంవత్సరంగా పాల్గొన్న వరలక్ష్మి కుటుంబం రెండో లడ్డును అక్షరాల 50 వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఈసారి 50 వేల రూపాయల మార్క్ దాటడం బ్రిందావన్ కాలనీలోనే తొలిసారి కావడం విశేషం.ఈ సందర్భంగా లడ్డును పొందిన మల్కాజి రవి మాట్లాడుతూ, "గణనాథుని ప్రసాదం దక్కడం మా అదృష్టం. కుటుంబం మొత్తం ఈ పుణ్యకార్యంలో భాగం కావడం సంతోషంగా ఉంది. మా ఇంటికి ఆయన ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని నమ్ముతున్నాను" అన్నారు.అలాగే వరలక్ష్మి మాట్లాడుతూ, "ఇప్పటికే రెండు సంవత్సరాలుగా లడ్డును పొందుతున్నాం. ఈసారి మూడోసారి వరుసగా గణనాథుని ప్రసాదం దక్కడం మా కుటుంబానికి గౌరవంగా భావిస్తున్నాం. భగవంతుని ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని కోరుకుంటున్నాం" అన్నారు.ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు మాట్లాడుతూ, "లడ్డు 50 వేల రూపాయలు దాటడం మా టౌన్‌షిప్ చరిత్రలో మొదటిసారి. ఇది కాలనీ భక్తుల భక్తి, ఐకమత్యానికి నిదర్శనం. ఈ వేడుకలో ప్రతి కుటుంబం చురుకుగా పాల్గొనడం ఆనందంగా ఉంది" అన్నారు.కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. గణనాథుని మంత్రోచ్చారణలతో, భక్తి గీతాలతో, సాంప్రదాయ వాయిద్యాలతో నిమజ్జన శోభాయాత్ర అట్టహాసంగా సాగింది.

## విఘ్నేశ్వరుని అనుగ్రహంతో విజయాలు సిద్ధించాలి



షాద్‌నగర్, సెప్టెంబర్ 6(మన సాక్షి)ప్రజలు అనుకున్న లక్ష్యాలు నెరవేరి విజయాలు సాధించేలా విఘ్నేశ్వరుడి అనుగ్రహం అందరిపై ఉండాలని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి ఆకాంక్షించారు.శనివారం షాద్‌నగర్ పట్టణంలోని పలు కాలనీలతో పాటు పరిసర గ్రామాలైన మొదల్లగూడ, అంతిరెడ్డి గూడ, మధురాపూర్, సిద్దాపూర్, మొగిలిగిద్దలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నప్రసాద, నిమజ్జన మహోత్సవాల్లో పాల్గొన్నారు.ఈ సందరరేగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ %--% "ఆధ్యాత్మికత ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుంది. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి" అన్నారు.కార్యక్రమాల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు నందకిశోర్, నందీశ్వర్, చెట్ల పావని నర్సింలు, యుగేందర్, బీఎస్ సుధీర్, జూపల్లి కౌసల్య శంకర్, పట్టణ యువత అధ్యక్షుడు లంకల రాఘవేందర్, మాజీ సర్పంచ్లు భూపాల్ రెడ్డి, రంగయ్య గౌడ్, శివా రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కట్న మాదవి రవీందర్, కట్న శ్రీశైలం, బాలయ్య, భార్గవ్, ఆర్.ఐ. వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే నాయకులు అమర్నాథ్ రెడ్డి, పుల్లా రెడ్డి, నరసింహ గౌడ్, చెట్ల వెంకటేష్, రాజా రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఆల్వాల్ రెడ్డి, రాజు, ఫాషా, కడాల శ్రీశైలం, హన్మంత్ రెడ్డి, దినేష్ సాగర్, పాండు, బబ్లు, గుట్ట రాజు, అన్వారీ రాజు, బాల్ రాజు మరియు స్థానిక పాత్రికేయులు కూడా పాల్గొన్నారు

## చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో

## ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి



మన సాక్షి గొంతుక న్యూస్/మహమ్మదాబాద్/గండీడ్,(06 సెప్టెంబర్ ప్రతినిధి): మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణ దేవి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబర్ 5 తారీకు రోజు మద్రాస్ కు ఈశాన్యంగా 64 కిలోమీటర్ల దూరంలో ఉన్న తిరుత్తనిలో వీరస్వామి సీతమ్మ దంపతులకు జన్మించాడు అతని కుటుంబం ఆంధ్రప్రదేశ్లోని నెల్లూరు జిల్లా సర్వేపల్లి గ్రామానికి చెందినది బాల్య జీవితం తిరుత్తని తిరుపతిలో గడిపారు అతని తండ్రి స్థానిక జమీందారు సేవలో తాసిల్దారుగా పనిచేశారు. బాల్యం నుండి అసాధారణమైన తెలివితేటలు కలవాడు ఇతను విద్యాభ్యాసంలో ఎంచుకునే విషయాల కంటే యాదృచ్ఛికంగా తత్వశాస్త్రాన్ని అభ్యసించాడు మద్రాస్ ప్రెసిడెన్సీ కళాశాలలో ఫిలాస విభాగానికి ప్రొఫెసర్గా నియమితులయ్యారు ఇతని ఉపన్యాసాలు విద్యార్థులు ఎంతో శ్రద్ధగా వినేవారు ఉపాధ్యాయులు తెచ్చిన గుర్తింపు గౌరవానికి గాను ప్రతి సంవత్సరం అతను జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటారు బ్రిటిష్ ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మక సర్ అనే బిరుదును కూడా ఇచ్చారు మానవ సమాజానికి అతను చేసిన కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన భారతరత్న బిరుదు ప్రధానం చేశారు. ఇతను ఉపరాష్ట్రపతిగా మరియు రాష్ట్రపతిగా దేశానికి సేవలు అందించాడు. రాష్ట్రపతిగా ఉన్నప్పుడు తనకు వచ్చే వేతనంలో కేవలం ఇరవై ఐదు శాతం తీసుకుని మిగిలిన జీతం ప్రధానమంత్రి సహాయ నిధికి తిరిగి ఇచ్చేవాడు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి,ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య బి.మల్లేష్, కె. వెంకటయ్య, కె. సికిందర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## "ప్రాణాలైనా వదులుతాం, కానీ

## భూములు వదులుకోము"

**తొమ్మిదిరేకుల గ్రామ రైతుల ఆవేదన "ఎకరా, రెండు ఎకరాల పొలాలకే గుర్తు వేయండి, మా జీవనాధారం కాపాడండి"**

షాద్ నగర్, సెప్టెంబర్ 6 (మన సాక్షి గొంతుక):రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ నియోజకవర్గం, కేశంపేట్ మండలంలోని తొమ్మిదిరేకుల గ్రామ రైతులు, రీజనల్ రింగురోడ్డుకు ఇచ్చిన మార్కింగ్ చూసి తీవ్ర ఆవేదనకు గురయ్యారు.రైతులు తెలియజేశారు, "మాకు కేవలం ఒక్కటి లేదా రెండు ఎకరాల పొలాలు మాత్రమే ఉన్నాయి. చిన్న సన్నని కార్మిక రైతులం మేము. వ్యవసాయం మా జీవనాధారం. పంట పండించడం, పశువులు పెంచటం ద్వారా కుటుంబాలు జీవిస్తున్నాయి. ప్రభుత్వం కనికరించి మా గోడును విని, తగు న్యాయం చేయాలి" అని విన్నపం చేశారు.గ్రామ మాజీ సర్పంచ్ రంగయ్య మాట్లాడుతూ, "తరతరాలుగా సాగు చేస్తున్న పంట పొలాలను నాశనం చేయకండి. బీడు భూములు, బంజర భూముల నుంచి మాత్రమే మార్కింగ్ చేయాలి. మా ప్రాణాలైనా వదులుతాము, కానీ మా భూములను వదులుకోవడానికి సిద్ధం కాదు. భూమి లేకపోతే మా పిల్లలు వీధిపాలవుతారు, కుటుంబాలు బతకలేవు" అని తెలిపారు.రైతులు గుర్తు చేశారు, "మాకు ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగాలు లేవు. కేవలం వ్యవసాయం. మాకు ముందస్తుగా ఎలాంటి నోటీసులు రాలేదు. వాట్సప్ గ్రూపులలో మాత్రమే సమాచారం చూశాం. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మార్చగలరు".స్థానికులు కోరుకున్నారు, ఈ వ్యవహారం ప్రభుత్వ దృష్టికి రావడం, రైతుల భవిష్యత్ భద్రత కోసం తగిన చర్యలు తీసుకోవాలని.



## ఓదార్చిన రామగుండం

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//రామగుండం నియోజకవర్గం ఈ సందర్భంగా మీడియాను ఉద్దేశించి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం లోని ప్రజలు భక్తిశ్రద్ధలతో ఎంతో ఉత్సాహంగా గణపతి నవరాత్రులు ముగించుకొని నిమజ్జనం చేసే సమయంలో రామగుండం నివాసి రాజు అనే యువకుడు దురదృష్టవశాత్తు గోదావరిలో పడిపోవడం చాలా బాధాకరం.. మున్సిపల్ సింగరేణి పోలీస్ యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నప్పటికీ జరగడం చాలా బాధాకరం.. ఇప్పటికీ అతని ఆచూకీ వెతకడం కోసం ప్రత్యేక పడవలతో పాటు,గజ ఈతగాళ్లతో గోదావరి అంతా గాలింపు చర్యలు చేపట్టామని, అతని ఆచూకీ లభించే వరకు అధికారులందరూ ఇక్కడే ఉండి చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని, అదేవిధంగా ఇలా జరగడం చాలా దురదృష్టకరమని, అతని కుటుంబ సభ్యులను కలిసి మాట్లాడి, ఓదార్చడం జరిగిందని,నా కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించాలనిఅన్నారు..ఎమ్మెల్యే వెంట పోలీస్, మున్సిపల్, సింగరేణి అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు..

మన సాక్షి
గొంతుక
ఆదివారం07
సెప్టెంబర్ 2025

# జర్నలిస్టులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

## నందిగామ ఆదాబ్ హైదరాబాద్ రిపోర్టర్‌పై దాడిని ఖండిస్తున్నాం

### టీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర గౌడ్, నరేష్ ఆవేదన వ్యక్తం







నందిగామ, సెప్టెంబర్ 6(మన సాక్షి గొంతుక)నందిగామ మండలంలో ఆదాబ్ హైదరాబాద్ రిపోర్టర్ సందీప్‌పై జరిగిన దాడిని టీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర గౌడ్, నరేష్ తీవ్రంగా ఖండించారు.రాఘవేంద్ర గౌడ్, నరేష్ మాట్లాడుతూ, "జర్నలిస్టులపై దాడులు చేయడం సరైనది కాదు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సందీప్ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఇలాంటి దాడులు చేయడం అసహ్యకరమైనది"వారు అదనంగా పేర్కొన్నారు, "ఏవైనా సమస్యలు ఉంటే సామరస్యంగా మాట్లాడి పరిష్కరించాలి. ఇలాంటి దాడులు హేయమైనవి. దాడికి పాల్పడిన వారిని గుర్తించి, ఈ విధమైన ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి".ఈ సందర్భంలో నందిగామ జిల్లా జర్నలిస్టుల అధ్యక్షులు మాట్లాడుతూ, "మా మీడియా సోదరులు శ్రద్ధతో వారి కర్తవ్యతను నిర్వహిస్తున్నారు. దాదాపు ప్రతి రోజూ ఎదురయ్యే సమస్యలను సాహసంతో తీసుకుంటున్నారు. ఈ దాడి ఒక చిన్న హేతుబద్ధమైన ప్రయత్నం మాత్రమే, కానీ దీనికి అడ్డుకట్ట వేయడం ప్రతి ప్రభుత్వ, సామాజిక బాధ్యత. జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాము" అన్నారు.డివిజన్ నాయకులు మీడియా స్వాతంత్ర్యం పరిరక్షణ, జర్నలిస్టుల భద్రతను కాపాడడానికి ప్రభుత్వ స్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు మరల జరగకుండా తక్షణ చర్యలు అవసరమని పునరావృతం చేశారు.

# ఘనంగా లడ్డు వేలం కార్యక్రమం...



ఖిల్లా ఘనపూర్ మండల్ సెప్టెంబర్ 6మన సాక్షి గొంతుక :)వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్. మండల్ కేంద్రం భరత్ నగర్ కాలనీ లో వెలిసిన గణేష్ లడ్డు వేలం కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ వేలం లో మొదటి లడ్డు 26000 రూపాయలు దేవర శెట్టి రాములు గారు రెండవ లడ్డు ఆర్ టీ సి డ్రైవర్ రాములు గారు 25100 రూపాయలు కలశం సుంకరి తిరుపతయ్య సొంతం చేసుకున్నారు ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు రామకృష్ణ శ్రీనివాస్ , చేగుంట రామకృష్ణ కావలి శివ, అనిల్ కుమార్ సాయి శంకర్ పవన్ కుమార్ శ్రీనివాస్ , రమేష్ రాఘవ రెడ్డి విగ్నేష్ శ్రీరామ్ రాం దత్త హరీష్ కాలనీ వాసులు పాల్గొన్నారు...



# జక్లపల్లిలో హరిజన మహిళ కుటుంబానికి ఆర్థిక సాయం

మన సాక్షి గొంతుక న్యూస్/ మహమ్మదాబాద్/గండీడ్, 06 సెప్టెంబర్ ప్రతినిధి: గండీడ్ మండలం జక్లపల్లిలో గ్రామానికి చెందిన హరిజన మహిళ కమలమ్మ ఆకస్మిక మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆమె కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, ఎం. వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వెంకన్న, కార్యదర్శి నర్సింలు, రవికుమార్, నరసింహులు, చెంచు ఉషప్ప, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.ఆర్థిక సాయం అందజేస్తూ నాయకులు కుటుంబ సభ్యులను ఓదార్చారు. కమలమ్మ మృతి గ్రామానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఈ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ గ్రామస్తుల పక్కన ఉంటుందని హామీ ఇచ్చారు.



# రైతులందరూ నానో యూరియా వాడాలి

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్
చింతకాని మండలంలో పర్యటించిన వ్యవసాయ సంచాలకులు మధిర స్వర్ణ విజయ చంద్ర.పర్యటనలో భాగంగా పందిళ్ళపల్లి గ్రామంలో పంటలను పరిశీలించడం జరిగింది పెసర పంటను పరిశీలిస్తూ రైతులందరూ కూడా తగిన సమయంలో పంటలను వాతావరణ అనుకూలతను బట్టి పంట కోతలను చేసుకోవాలి.పత్తి పంట పొలాలలో నిల్వ ఉన్న నీటిని వెంటనే తొలగించాలని పంటలో రోగ నిరోధక శక్తిని పెంచడానికి మరియు తక్షణ రికవరీ కొరకు 13-0-45 నీటిలో కరిగే ఎరువులు ఒక లీడర్ నీటికి ఐదు నుంచి పది గ్రాములు చొప్పున పిచికారి చేయాలి మరియు రైతులందరూ కూడా నానో యూరియాను వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస,వ్యవసాయ విస్తీర్ణ అధికారి బి కార్తీక్ మరియు రైతులు పాల్గొన్నారు.



# సబ్ రేషన్ షాప్ ప్రారంభం

### ప్రజల ముంగిట కాంగ్రెస్ సంక్షేమం... ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్...

మన //సాక్షి //గొంతుక// గోదావరిఖని//గోదావరిఖనికార్పొరేషన్ ఏరియా మధ్యాహ్నం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్థానిక 5వ డివిజన్ ప్రశాంతి నగర్‌లో నూతన సబ్ రేషన్ షాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారుసందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ %-% "కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అర్హులైన నిరుపేదల పక్షాన నిలబడింది. ఉచిత వైద్యం కోసం 'ఆరోగ్య శ్రీ', పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం 'ఫీజు రీయింబర్స్‌మెంట్', పేద వృద్ధులు, వికలాంగుల కోసం 'పెన్షన్ పథకాలు', ప్రతి ఇంటికి 'గృహ జ్యోతి', రైతులకు 'రైతు రుణ మాఫీ', ఇల్లు లేని వారికి 'ఇందిరమ్మ ఇళ్ళు' వంటి పథకాలను కాంగ్రెస్ పార్టీ తెచ్చింది. ఈ పథకాలన్నీ మళ్లీ బలంగా ప్రజలకు చేరేలా కృషి చేస్తాం" అని తెలిపారు.అదే విధంగా ఆయన మాట్లాడుతూ %-% "ప్రశాంతి నగర్ ప్రజల సౌకర్యార్థం కొత్త సబ్ రేషన్ షాప్‌ను ఏర్పాటు చేసాం. రామగుండం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఎటువంటి దళారులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా మేము కట్టుబడి ఉన్నాం" అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అభినందించారు.



# జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా జి .రాధ

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 6 మెదక్ జిల్లాలో కలెక్టర్ ఆఫీసులో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్ర దినోత్సవం జరిగింది. చేగుంట మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న జి రాధ స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఎన్నికైన సందర్భంగా వారిని మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్, ఎమ్మెల్సీలు మల్క కొమురయ్య, అంజిరెడ్డి, అడిషనల్ కలెక్టర్ నగేష్ చేత సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా చేగుంట ఎంఈఓ నీరజ, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, తంగేళ్ళపల్లి కృష్ణమూర్తి, పట్లూరి యాదగిరి , రేఖ, ప్రభాకర్, దేశపతి కృష్ణమూర్తి , ఉపాధ్యాయ బృందం తదితరులు అభినందనలు తెలియజేశారు .

# చందాయిపేటలో ఘనంగా గురుపూజోత్సవం

### ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్




చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ సెప్టెంబర్ 6చేగుంట మండలం చందాయిపేట లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు కి సన్మానం ఈరోజు చందాయపేట లో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు స్థానిక మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన...శ్రీ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ మాజీ సర్పంచ్మాట్లాడుతూ...మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తాం.మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిది. అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా భారతదేశంలో టీచర్స్ డే జరుపుకుంటున్నాము.ఈరోజు చందాయిపేట పీఎం శ్రీ లో 20 మంది ఉపాధ్యాయులను సన్మానించుకోవడం గొప్ప విషయమని, ఈరోజు సన్మానం పొందిన ఉపాధ్యాయుల మీద ఇంకా గురితరమైన బాధ్యత పెరుగుతుందని ఇంకా భవిష్యత్తులో మండలానికి మంచి పేరు తీసుకు రావాలని కోరడమైనది.ఈ కార్యక్రమంలో సన్మానం పొందిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు శంకర్,ఈ గురుపూజోత్సవ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హెచ్ఎం శ్రీ కిషన్,విట్టల్ రెడ్డి, నర్సింలు, అజిత, సిద్ధరాములు,శంకర్,వీణ,సలీం,రాములు,గిరిధర్,దామోదర్,సౌజన్య,యాదగిరి, శ్రీనివాస్,బంగారయ్య, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన కార్యక్రమానికి హాజరైన చేబ్రోలు దంపతులు





మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల కేంద్రం రావినూతల గ్రామంలో బీసీ కాలనీ నందు వినాయకుని నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మధిర నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చేబ్రోలు వెంకటేశ్వర్లు,రమ దంపతులు పాల్గొన్నారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,నాయకులు,మహిళలు,యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలి.

## ఎన్ యూ జే (ఐ) కార్యవర్గ సమావేశంలో టీ.ఎస్.జే.యూ నేతలు.






మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):ఆంధ్రప్రదేశ్,విజయవాడ:జర్నలిస్ట్ ల సంక్షేమం పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని నేషనల్
నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) జాతీయ అధ్యక్షులు సురేష్ శర్మ అన్నారు.ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ హెూటల్ ఐలాపురం కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం ఎన్ యూజే(ఐ) కార్యవర్గ సమావేశం ఏపీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బడే ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ఎన్ యూజే (ఐ) జాతీయ అధ్యక్షులు సురేష్ శర్మ,ప్రధాన కార్యదర్శి నారాయణ తివారి,జాతీయ కార్యవర్గ సభ్యులు,టిఎస్ జేయూ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం,రాష్ట్ర కమిటీ సభ్యులు పావుశెట్టి శ్రీనివాస్,తడుక సుధాకర్,భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవిందర్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో సురేష్ శర్మ, పురుషోత్తం మాట్లాడుతూ జర్నలిస్ట్ సంక్షేమం,భద్రత పలు అంశాల పై సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు.ఎన్ యూ జే (ఐ) గత 52 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా 23 రాష్ట్రాలలో జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందని తెలిపారు.పురుషోత్తం మాట్లాడుతూ టి ఎస్ జే యూ తెలంగాణలో జర్నలిస్ట్ ల పక్షాన అండగా నిలుస్తుందని అన్నారు.ఇప్పటికే తమ యూనియన్ ద్వారా జర్నలిస్టులకు రూ.5 లక్షల ప్రమాద భీమా కల్పించామన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్నా నూతన అక్రిడేషన్లు ఇవ్వడం లేదని తక్షణమే అక్రిడేషన్లు జారీ చేయాలన్నారు.అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాల్లో ప్రత్యేక కోట కల్పించాలని,ప్రతి జర్నలిస్ట్ కు ఇంటి స్థలాలు ఇప్పించి,ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్ని రాష్ట్రాలు 23 రాష్ట్రాలు ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ జెయు జిల్లా ఉపాధ్యక్షులు వలి,గట్టు రవీందర్,జిల్లా సహాయ కార్యదర్శి క్యాతం వెంకటేశ్వర్లు,జిల్లా సంయుక్త కార్యదర్శులు కడపాక రవి,మారపెల్లి చంద్రమౌళి,పల్నాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## 42 వ డివిజన్ కళ్యాణ్ నగర్ లో అభివృద్ధి పనులనుపరిశీలించిన

## తాజా మాజీ కార్పొరేటర్ బాల రాజ్ కుమార్



మన//సాక్షి// గొంతుక// గోదావరిఖని// రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గోదావరిఖని ప్రధాన వ్యాపార కూడలి అయిన లక్ష్మీ నగర్ కళ్యాణ్ నగర్ మేదరి బస్తి ఉల్లిగడ్డల బజార్ కళ్యాణ్ నగర్ చౌరస్తా టు అబ్దుల్ కలాం జంక్షన్ వరకు దాదాపు 33 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించడం గతంలో జరిగింది అప్పటినుండి నిర్విరామంగా సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కరెంటు నూతన స్తంభాలు నూతన సెంటర్ లైటింగ్ పోల్స్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్న విషయం విధితమే అందులో భాగంగా కళ్యాణ్ నగర్ చౌరస్తా నుండి అబ్దుల్ కలాం జంక్షన్ వరకు ఈరోజు సీసీ రోడ్డు పనులు జరుగుతున్న సందర్భంలో పర్యవేక్షించడం జరిగింది . అందులో భాగంగా స్థానిక వ్యాపారులు ప్రజలు వాహనదారులు అందరు కూడా అభివృద్ధి పనులకు సహకరించాలని స్థానిక డివిజన్ ప్రార్థన స్థానిక మాజీ కార్పొరేటర్ రాజ్ కుమార్ కోరడం జరిగింది అదేవిధంగా ఎలాంటి నాణ్యత లోపం లేకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్థానిక వ్యాపారస్తులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను కోరిన కార్పొరేటర్ ఈ సందర్భంగా స్థానిక వ్యాపారస్తులు ప్రజలు చాలా అభివృద్ధి పనుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మరియు రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ ముందుండి రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతున్నారని ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది అదేవిధంగా రాబోయే కాలంలో ఎమ్మెల్యే గోదావరిఖని ప్రధాన కూడలిలు అన్ని కూడా జంక్షన్ లో ఏర్పాటు చేసి అభివృద్ధిలో ముందంజలో ఉండే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని ఈ సందర్భంగా తెలపడం జరిగింది



## భక్తులకు పులిహెూర,

## వాటర్ బాటిల్స్ పంపిణీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:వినాయక నిమర్జనం సందర్భంగా భక్తులకు బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పులిహెూర, వాటర్ బాటిల్స్ పంపిణీ. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినాయక నిమర్జనంలో పాల్గొంటున్న భక్తులకు ఇబ్రహీంపట్నం కొనకట్ట ఉప్పరిగూడ ఎక్స్ రోడ్డు దగ్గర, శేరిగూడ చెక్ డ్యాం, తుర్కయంజాల్ మసాబ్ చెరువు, అబ్దుల్లాపూర్ మెట్ ఇనాంగూడ చెరువుల వద్ద పెద్ద ఎత్తున పులిహెూర, వాటర్ బాటిల్స్ పంపిణీ చేసిన బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామిరెడ్డి, ఫౌండేషన్ సభ్యులు ఈ కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి, మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాలు, మత్తు పానీయాలు ఆన్లైన్ గేమ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. సైబర్ క్రైమ్ మీద అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులు, యువకులు, కుటుంబాలు సైతం చెడు వ్యసనాలకు అలవాటు పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని,ఈ అలవాట్లను రూపుమాపే అంతవరకు బిఆర్ఆర్ ఫౌండేషన్ నిరంతరం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బూడిద నందరెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింహా రెడ్డి, జిల్లా హ్యుమన్ రైట్స్ ఉపాధ్యక్షుడు నరాల వెంకటేష్, గోపాల్, గొరిగే రమేష్, రాంరెడ్డి, ఐలేష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపం వద్ద

## శివపార్వతుల కళ్యాణం



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం జూనియర్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లె మంజుల-గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి శివపార్వతుల కళ్యాణం, అన్నదాన వితరణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె గోపాలరావు మాట్లాడుతూ జూనియర్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద ఈ శివపార్వతుల కళ్యాణంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, ప్రతి ఏడు నిర్వహించే గణేష్ నవరాత్రి ఉత్సవాలను జూనియర్ ఫ్రెండ్స్ నిష్ఠ నియమాలతో పూజలు నిర్వహించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తాళ్ల మహేష్ గౌడ్, జూనియర్ ఫ్రెండ్స్ సభ్యులు ఆకుల మహేష్, మడుపు శివ సాయి, దారు రాఘవేంద్రరావు, జైన్ నరసింహారెడ్డి, కొత్త గణేష్, సీనియర్ జర్నలిస్ట్, టీయూడబ్ల్యూజే (హెచ్ 143) నియోజకవర్గ అధ్యక్షులు సురమోని సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్టులు చెరుకూరి మహేందర్, హనుమంతు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## టీపీసీసీ అధ్యక్షుడిగా సంవత్సరకాలం పూర్తి

## చేసుకున్నందుకు శుభాకాంక్షలు

౹-గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి



మనసాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్): ఈరోజు తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ సంవత్సర కాలం పూర్తి చేసుకున్నందుకు శు భాకాంక్షలు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లడానికి కీలక పాత్ర పోషించిన మహేష్ కుమార్ గౌడ్ చెప్పవచ్చు ఎప్పటికప్పుడు రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను గ్రామస్థాయి నుంచి మండలాలలో డివిజన్లో జిల్లాలలో తీసుకెళ్లడంలో విజయవంతమయ్యారు రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ నాయకుల ఆశీస్సులతో జాతీయ నాయకులు కార్గే సోనియా గాంధీ,రాహుల్ గాంధీ ఆశీస్సులతో తెలంగాణకు రాబోయే రోజులు ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ ప్రజల ఆకాంక్ష కాంగ్రెస్ నాయకుల పక్షాన బడుగు బలిగిన వర్గాలకు ఒక అవకాశం బీసీ నినాదం లో బీసీకి ముఖ్యమంత్రి ఇవ్వాలని రాజనాల శ్రీహరి కోరినారు.

జనగామ పట్టణంలోని అంబేద్కర్ నగర్లో శ్రీ గజనాయక యూత్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులు అంగరంగ వైభవంగా గణనాధునికి పూజలు చేసి,ఉట్ల కార్యక్రమం నిర్వహించి నిమజ్జనానికి మహిళలందరూ కలిసి మంగళ హారతులతో భజనలు పూజలు చేసి స్వామి వారిని నిమర్జనానికి పంపించడం జరిగింది.కృష్ణమూర్తి,కర్ణాకర్,సంపత్,హరీష్,నర్సింలు,కుమార్,చలపతి,సంతోష్,సరస్వతి,రజిత,లలిత,లక్ష్మి కవితా,దివ్య,కళాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.



మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ టౌన్:




## ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు)లో

## ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ టౌన్:ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు శనివారం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సునంద అధ్యక్షతన జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ నలమాస సునీత ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.విద్యార్థినుల ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సునంద డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలామాలను వేసి మాట్లాడారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు.విద్యార్థులు ఉత్తమమైన ఫలితాలు సాధించి గురువులకు నిజమైన గురుదక్షిణ సమర్పించాలని,విద్యార్థుల విజయమే గురువులకు నిజమైన గురుదక్షిణ అని సునంద అభిప్రాయపడ్డారు.జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ నలమాస సునీత మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలోని నాణ్యమైన విద్య విద్యార్థులకు లభిస్తుందని దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రతి ఒక్కరూ తమ గురువులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులతో సమాజ సేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థినిలు తమ గురువులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలోఅధ్యాపకులు కృష్ణయ్య,సంతోషి,ప్రభావతి, మీనా,కృష్ణవాణి,సంధ్య, వెంకటరెడ్డి,అచ్చయ్య, రత్నాకర్ లతోపాటు అధ్యాపకేతర బృందం ప్రథమ ద్వితీయ సంవత్సర విద్యార్థినులు పాల్గొన్నారు.

## సరస్వతీ విద్యాలయం లో ఘనంగా గురుపూజోత్సవం



సెప్టెంబర్ 6 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రిటైర్డ్ టీచర్లు పరకాల నర్సయ్య, బాణాల షణ్ముఖ చారిని ఘనంగా పాఠశాల యాజమాన్యం సత్కరించడం జరిగింది,పాఠశాల యాజమాన్యం పిల్లలకు ఉపాధ్యాయుల యొక్క విశిష్టతను అలాగే చదువు చెప్పిన గురువులను ఎప్పుడు మర్చిపోవద్దు అని ఉపాధ్యాయుల గొప్పతనాన్ని కీర్తించారు,ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త , సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ తౌర్ర విష్ణు మాట్లాడుతూ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులను సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు,దేశ భవిష్యత్ ని నాలుగు గోడల మధ్య విద్యార్థుల రూపంలో నిర్మించే నిర్మాత ఉపాధ్యాయుడు అని ఉపాధ్యాయ వృత్తి దైవంతో సమానని అన్నారు,వారు నేర్పిన చదువే నిన్ను నీ వ్యక్తిత్వాన్ని మారుస్తూ గొప్పగా బతికే బతుకుకి బంగారు బాటలు వేస్తుందని అన్నారు,ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యము ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను కూడా సత్కరించడం జరిగింది,

## తెలంగాణ ఉద్యమకారుడి కుటుంబానికి చేయూత



మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు పాలకాని కనకయ్య గారు ఇటీవల మరణించగా వారి కుటుంబానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు అండగా నిలిచారు కనకయ్య గారి దశదినకర్మలో పాల్గొని ఘనంగా నివాళులర్పించిన అనంతరం వారి కుటుంబానికి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో 6500 రూపాయల ఆర్థిక సహాయం అందించి భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనకయ్య గారు తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో కష్టపడ్డారు అని తన జీవితాన్ని త్యాగం చేసి ఉద్యమంలో ముందుండి పోరాడారని కొనియాడారుఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు డి ఆర్ జనగామ రవి , దబ్బెట చంద్రకళ , ఏక్కందుల అశోక్ పటేల్ , కోడూరి రాజీరు గౌడ్ , సిల్వేరి సుధాకర్ ,ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి ,బత్తుల శంకర్ , కందుల సదా శివ్ , నల్లకొండిళ్ల రాజేశం , కొమ్మ కంటి శ్రీనివాస్ , రామ్నేని కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు...



## ఆరుట్లలో చండీశ్వర్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా చండీశ్వర్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచాల సీఐ మధు, ఎస్సై నాగేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చీరాల రమేష్, ఇబ్రహీంపట్నం మార్కెట్ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల భాషయ్య ,గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్ ,అంతటి రాజు గౌడ్, సిపిఎం పార్టీ నాయకులు మార బుగ్గరాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పున్నం రాము, చిందం జంగయ్య ,మొర్రి ఐలయ్య, చండీశ్వర్ యూత్ అధ్యక్షులు చెరుకు శేఖర్, కులపెద్దలు యూత్ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్వికకు మొదటి పుట్టినరోజు శుభాకాంక్షలు



మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ ఇంచార్జ్ తుమ్మరపల్లి రమేష్ మనుమరాలు అర్విక కు మొదటి పుట్టినరోజు శుభాకాంక్షలు. వికసించే పుష్పం వెదజల్లే పరిమళంల,జీవితం అంతులేని అవకాశాలను మనకు తెస్తుంది. అవధులు లేని ఆనందాన్ని మనకు పంచుతుంది. ఈ అవకాశాలను అందిపుచ్చుకొని రాబోయే సంవత్సరం జీవితాన్ని సుఖమయం చేసుకోవాలని నిండు కోరుకుంటూ,రంగురంగుల విరిసేది వసంతంలోని మనసుతో పువ్వులు అందరికీ ఆనందాన్ని ఇచ్చేది అందుకే నీ పుట్టినరోజు అంట అందరికీ బోలెడంత ఇష్టం.ప్రతి పుట్టినరోజు నీకు రెట్టింపు సంతోషాన్ని అందించాలని కోరుకున్నవి అన్ని జరగాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,బంధువులు,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధునికి ఘనంగా వీడ్కోలు

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ టౌన్: నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని జై గణేష్ యూత్ అసోసియేషన్





ఆధ్వర్యంలోనెలకొల్పినగణనాధునిశోభాయాత్రకన్నులపండుగగాకొనసాగింది. తొమ్మిది రోజులు రోజులు పూజలు అందుకొని అత్యంత వైభవోపేతంగా మంగళహారతులతోగంగమ్మ చెంతకు గణపయ్య ను సాగనంపారు. మహిళామణులుబొజ్జగణపయ్యకుమంగళహారతులతోనీరాజనంపట్టి,వెళ్లిరాగణపయ్యమళ్ళీఏడాదికితిరిగిరావయ్యాఅంటూఆటపాటలతో,కోలాటాలతోసందడిచేస్తూసాగనంపారు. భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో హరీష్ రెడ్డి,సాయికిరణ్ గౌడ్,ఆదర్శ గౌడ్,అన్వేష్,విశ్వాస్,శ్రీకాంత్ రాకేష్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి తుర్కయంజాల్: రంగారెడ్డి జిల్లా తుర్క యాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోనీ మసాబ్ చెర్వు కట్ట పైన జరుగుతున్న వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని పర్యవేక్షించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పలు శాఖల అధికారులతో సమీక్ష చేసి, అనంతరం పలు వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం లో పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. ఈ కార్యక్రమంలో కమిషనర్ అమరేందర్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, కొత్త కురుమ శివకుమార్ మంగమ్మ, కుష్క ఐలయ్య, కాకుమాను సునీల్, ధనరాజ్ గౌడ్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల కు సన్మానం...






మన సాక్షి గొంతుక/తొర్రూరు సెప్టెంబర్ 06.తొర్రూరు వాసవి క్లబ్ ఆధ్వర్యం లో వాసవి క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో తొర్రూరు మండలం లోని వాసవిక్లబ్ ఆర్యవైశ్య జర్నలిస్ట్ ల కు సి ఎన్ కే ఇన్ఫ్రా డెవలపర్స్ వారి ఆధ్వర్యంలో సన్మానం చేసినారు.కార్యక్రమ లో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు కోశాధికారి గోపారప.నిరంజన్,ఉపాధ్యక్షులు మహంకాళి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. సన్మానం పొందిన వాసవియన్ జర్నలిస్టుల తాటికొండ సదాశివ బిజ్జల వెంకట రమణ ఇమ్మడి రాంబాబు చౌడవరపు రాము,మహంకాళి.వెంకటేశ్వర్లు ,కేశెట్టి శ్రీనివాస్ , వల్లపు మధు,నాళం.శ్రీనివాస్ ,దాస సాయి తేజ ,వజినపల్లి వినయ్ ,సన్మానం పొందినారు.

## లడ్డు వేలం పాటలో 76 వేలకు దక్కించుకున్న దాసరి రాజు సంధ్యారాణి



మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ టౌన్:తెలుగు రాష్ట్రాల్లో గణేశుడు అంటే ఖైరతాబాద్,వినాయక లడ్డూ అంటే బాలాపూర్ గణేష్ లడ్డూ గుర్తుకు వస్తుంది. బాలాపూర్ గణేష్ లడ్డూ వేలంలో రికార్డు ధర పలకడం దశాబ్దాల చరిత్ర. అయితే గత కొన్నేళ్లుగా తెలంగాణలో ఇతర ప్రాంతాల్లో కూడా లడ్డూ వేలం పాటలు ఆసక్తిని రేపుతున్నాయి. తాజాగా జనగామ జిల్లా వెంకన్న కుంటలో జరిగిన గణేశుడి లడ్డూ వేలంపాట చరిత్ర సృష్టించింది. మొత్తానికి 76 వేల రూపాయలకు లడ్డును వేలం పాటలో దాసరి రాజు సంధ్యారాణి దంపతులు దక్కించుకున్నారు. వీరిని వేద పండితులు ఆశీర్వదించి ఎల్లవేళలా సుఖశాంతులతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆ విఘ్నేశ్వరుని కోరారు. ఇందులో కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.



## పరామర్శ

మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//రామగుండం పట్టణం ఆదర్శనగర్ కాలనీకి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ క్రిస్టియన్ మైనారిటీ నాయకులు కత్తెరమళ్ళ నర్సింగ్ తల్లి గారు గత వారం రోజులు క్రితం అనారోగ్యంతో చనిపోయినందున ఈరోజు వారి యొక్క నివాసానికి వెళ్లి కత్తర మల్ల నర్సింగ్, సోదరుడు కత్తెరమల్లె మల్లేష్ మరియు వారి యొక్క కుటుంబ సభ్యులు పరామర్శించిన బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ వెంట రామగుండం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, మాజీ ప్రజా ప్రతినిధులు కుమ్మరి శ్రీనివాస్,ఆర్షణపెల్లి శ్రీనివాస్,సీనియర్ నాయకులు నారాయణదాసు మారుతి,మాచర్ల నరేష్,ఎండి నయీం పాషా,ఖలీల్,పార్నంది జశ్వంత్,కాగితాల సాయికృష్ణ, పుల్లకొల్ల ప్రశాంత్,కార్పొరేషన్ నాయకులు బుర్రి వెంకటేష్,కర్రవుల రామరాజు తదితరులు ఉన్నారు..



## నల్లవెల్లి గ్రామ బిజేపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామ మాజి ఎంపీటీసీ ఈదులకంటి లక్ష్మిపతి గౌడ్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై నల్లవెల్లి గ్రామ బిజేపి పార్టీ యువ నాయకులు రమావత్ చందర్ వారితో పాటు పలువురు యువ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కానమోని జంగయ్య ,ఉపాధ్యక్షులు కాసాని వెంకటయ్య,కార్యనిర్వహణాధికారి యెమ్మె శ్రీశైలం,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు గౌరిగె హరికిషన్ ,సేవాదల్ మండల ప్రధాన కార్యదర్శి కిషన్ నాయక్,యూత్ కాంగ్రెస్ గ్రామ అద్యక్షులు కంభాలపల్లి రమేష్,నాగిళ్ళ బుచ్చయ్య,రత్నాల జంగయ్య,సోమయ్య,రాములు,జంగయ్య,సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులకు బియ్యం పంపిణీ...



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసి రేషన్ కార్డుకు బియ్యం ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ అద్భుత నిర్ణయం అని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో లబ్ధిదారుడైన పిల్లి ఆంజనేయులు నూతన రేషన్ కార్డు పై బియ్యం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ వివాహమై కొన్ని సంవత్సరాలు గడుస్తున్న రేషన్ కార్డు లేక బియ్యం రాక ఎంతో ఇబ్బందులకు గురయ్యానని నేడు కొత్త రేషన్ కార్డులో సన్న బియ్యం తీసుకోవడం ఒక పండుగ వాతావరణం లాగా అనిపిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల మేలును కోరే ఇందిరమ్మ రాజ్యం అని, ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇండ్లు పేదవారికి రేషన్ కార్డులు తినడానికి సన్నబియ్యం ఇంటికి ఉచిత కరెంటు, సబ్సిడీపై గ్యాస్, అక్కలకు చెల్లెళ్లకు ప్రయాణం చేయడానికి ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఇన్ని పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంటే టిఆర్ఎస్ పార్టీ నాయకులకు కండ్లు కనబడడం లేదా అని హెచ్చరించారు ఎప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏ పథకాలు రావడం లేదు ఏం మార్పు లేదని అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. రానున్న ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, బాలకిషన్ గౌడ్,మినలాపురం సిద్ధులు, సందెల రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.